




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 145 బుధవారం 28-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## గాలి జనార్ధనరెడ్డి బెంగళూరుకు తరలింపు

హైద్రాబాద్: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు లో దోషిగా తేలి హైదరాబాద్‌లోని చంచల్ గూడ జైలు లో శిక్ష అనుభవిస్తున్న కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి గాలి జనార్దనరెడ్డిని పోలీసులు బెంగళూరు కు తరలించారు. బెంగళూరులో ఆయనపై పలు కేసులు విచారణలో ఉన్న నేపథ్యంలో, అక్కడి పోలీసులు పీటీ వారెంట్ ఆధారంగా ఆయనను అదుపులోకి తీసుకుని బెంగళూరుకు తీసుకువెళ్లారు. గాలి జనార్దనరెడ్డితో పాటు అతని సహాయకుడు మెహఫూజ్ అలీఖాన్ ను కూడా బెంగళూరుకు తరలించారు. గాలి జనార్దనరెడ్డి ఓబుళాపురం మైనింగ్ అక్రమాలకు సంబంధించిన కేసులో శిక్ష పడటంతో హైదరాబాద్ చంచల్‌గూడ



జైల్లో ఉంటున్నారు. అయితే, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో కూడా ఆయన పలు అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్‌తో బెంగళూరు పోలీసులు చంచల్‌గూడ జైలు అధికారులను సంప్రదించారు. అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం గాలి జనార్దనరెడ్డిని తమ వెంట బెంగళూరుకు తీసుకెళ్లారు.

# కాంగ్రెస్‌తో రాయబారం

## హస్తం గూటికి చేరేందుకు కవిత యత్నాలు

- మధ్యవర్తి ద్వారా అధిష్ఠానంతో సంప్రదింపులు - సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ దృష్టికి తెచ్చిన అధిష్ఠానం
- ప్రస్తుత పరిస్థితుల్లో వద్దని కాంగ్రెస్ నేతల నిర్ణయం



**హైదరాబాద్, మే 27:** కేసీఆర్‌కు లేఖాస్త్రం సంధించి ధిక్కార స్వరం వినిపించిన ఆయన తనయ కవిత కాంగ్రెస్ అధిష్ఠానంతో రాయబారం నడిపారా!? ఆ పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేశారా!? ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం అందుకు 'నో' చెప్పిందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు! లేఖలు, లీకుల ద్వారా బీఆర్ఎస్‌లో కలకలం నెలకొన్న సమయంలోనే.. ఓ మధ్యవర్తి ద్వారా ఆమె కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సంప్రదించారని ఆ వర్గాలు వివరించాయి. ఇటీవల రెండు మూడు రోజులపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలోనే మకాం వేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే, కవిత ప్రతిపాదనను కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు వారిద్దరి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపాయి. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను చేర్చుకోవడం మంచిది కాదని వారిద్దరూ అభిప్రాయపడినట్లు వివరించాయి. పార్టీలో కవితను చేర్చుకుంటే కేసీఆర్ కుటుంబ కలహాలకు కాంగ్రెస్ కారణమన్న తప్పుడు సంకేతాలు వెళతాయని చెప్పినట్లు ఆ వర్గాలు వివరించాయి. బీఆర్ఎస్‌లో తాజా పరిణామాలను గమనిస్తున్న ఆ పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు 'చేయి' అందుకునేందుకు ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కవిత లేఖ.. ఆ తర్వాత లీకులు బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కవితతో ఆ పార్టీ పెద్దలు జరిపిన రాయబారమూ విఫలమైంది. సొంతంగా అడుగులు వేసే దిశగా ఆమె ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు సంబంధించి కాళేశ్వరం కమిషన్ కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. విచారణకు ఇద్దరూ హాజరు కానున్నారు కూడా. ఇక, ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ విచారణ ముమ్మరమవుతోంది. ఈ కేసు కూడా బీఆర్ఎస్ పెద్దల మెడకు చుట్టుకోనుంది. ఎన్నికలు జరిగి ఏడాదిన్నర గడిచినా.. ఆ పార్టీ బలోపేతం కావడానికి బదులుగా నాయకత్వ రగడ నెలకొందని ఎమ్మెల్యేల్లో ఆందోళన నెలకొంది. పార్టీ పరిస్థితిని గమనించే కవిత సొంతంగా అడుగులు వేసేందుకు పావులు కదుపుతున్నారని, అదే బాటలో తాము కూడా ప్రత్యామ్నాయం చూసుకోవాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, గతంలో అడుగు వెనక్కి వేసిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ తలుపు తడుతున్నారని తెలుస్తోంది. నిజానికి, బీఆర్ఎస్‌కు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల్లో అత్యధికులు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం నుంచే ఉన్నారు. ఈ ఏడాది చివరికే జీహెచ్ఎంసీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో, కారు దిగి చేయి అందుకోవడానికి కూడా ఇదే సరైన సమయంగా సదరు ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. వాస్తవానికి, గత అసెంబ్లీ ఎన్నికల్లో బొటాబొటీ మెజారిటీతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దాంతో, కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందంటూ కేసీఆర్, హరీశ్ రావు తదితరులు పదే పదే ప్రకటనలు చేశారు. దీంతో, అప్రమత్తమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరతీశారు. పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పంచన చేరారు. అప్పట్లోనే, గ్రేటర్ సహా రాష్ట్రంలోని మరికొందరు ఎమ్మెల్యేల చేరికకూ రంగం సిద్ధమైంది. కానీ, ఫిరాయిస్తే సభ్యత్వం రద్దంటూ మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ ప్రచారం చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనూ కాంగ్రెస్ అధిష్ఠానం ఆ ప్రక్రియను నిలిపేసింది. అయితే, తాజాగా, కేసీఆర్ కుటుంబంలో రేగిన చిచ్చుతో గందరగోళానికి గురవుతున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌కు ఆకర్షితులవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ధాన్యం మొత్తం కొంటాం

## రైతులెవరూ ఆందోళన చెందవద్దు

- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి
- కల్తీలు, బ్లాక్‌మార్కెటింగ్‌పై ఉక్కుపాదం
- జూన్ 3-20 వరకు 3వ దశ రెవెన్యూ సదస్సులు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్



**హైదరాబాద్, మే 27:** యాసంగిలో రైతులు పండించిన ధాన్యం మొత్తాన్నీ కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ విషయంలో అన్నదాతలు ఆందోళనపడొద్దని సూచించారు. ఈ ఏడాది రుతుపవనాలు 15 రోజులు ముందుగానే రాష్ట్రంలోకి వచ్చాయని, దీనికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్యం ్ససకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు అంశాలపై సమీక్షించారు. ముందస్తు వానల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖను సీఎం ఆదేశించారు. ఏజెన్సీ, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. "గతంలో ఎన్నడూ లేనంత ధాన్యాన్ని ప్రభుత్వం ఈసారి యాసంగిలో కొనుగోలు చేసింది. గతేడాది 42 లక్షల టన్నులు కొంటే.. ఈసారి ఇప్పటికే 64.50 లక్షల టన్నులు కొనుగోలు చేశాం. రైతులకు 48 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నాం. ఈ సీజన్లో ఇప్పటికే రూ. 12,184 కోట్లు చెల్లించాం. ముందస్తు వానలతో అక్కడక్కడా ధాన్యం సేకరణకు ఆటంకం కలిగింది. సుమారు 4-5 లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉంది. ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి" అని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా జరిగిందని, మరో 12 జిల్లాల్లో అక్కడక్కడా ఆందోళనలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళితే సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను వెల్లడించాలని, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలని ఆదేశించారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ హఠాన్మరణం



**వైరా, మే 27:** ఖమ్మం జిల్లా వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ (62) మంగళవారం ఉదయం హఠాన్మరణం పాలయ్యారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మదన్‌లాల్‌కు ఈ నెల 23న తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు..2 రోజుల అబ్జర్వేషన్ తర్వాత డిశ్చార్జీ చేస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైన మదన్‌లాల్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని ఖమ్మం తరలించారు. 2014-18 మధ్య వైరా ఎమ్మెల్యేగా పనిచేసిన మదన్‌లాల్‌కు భార్య మంజుల, కుమారుడు మృగేందర్ లాల్, కూతురు మనీషా లక్ష్మి ఉన్నారు. కొడుకు మృగేందర్ లాల్, కోడలు శ్వేత ఐఎఎస్ అధికారు లుగా తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పని చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో 1963 మే మూడో తేదీన జన్మించిన మదన్‌లాల్.. 1983 నుంచి 85 వరకూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి రాజీనామా చేశారు. 1995లో ఎంపీటీసీగా గెలుపొందినా. కొద్ది కాలానికే రాజీనామా చేసి ఈర్లపూడి సర్పంచ్‌గా 1996-2001, 2006- 2011 వరకూ కొనసాగారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014లో సీపీఎం మద్దతుతో వైసీపీ అభ్యర్థిగా విజయం సాధించి.. తదనంతర పరిణామాల్లో బీఆర్ఎసలో చేరారు. 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

# కిలాడి సాక్షి స్టాఫ్ రిపోర్టర్"

- అధికారులు, ప్రజా ప్రతినిధులతో నగ్నంగా క్విడ్ ప్రోకో కు పాల్పడి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన జెర్రిలిస్టు
- పని చేసిన ప్రతి జిల్లా లో ప్లాట్, సుమారు 4ప్లాట్స్ దానికి తోడుగా అసైన్డ్, ల్యాండ్స్ చెరువు షికాల్లో డోర్ రిజిస్ట్రేషన్ లు
- 287 అసైన్డ్ ల్యాండ్ ను మున్సిపాలిటీ లో 1-6-258/35/2/2 అక్రమ రిజిస్ట్రేషన్,దీంతో 5వ అక్రమ ప్లాటుగా నిర్ధారణ,ఇంకా వెలుగు లోకి రానున్న అక్రమాలు

"గత కొద్దికాలంగా జర్నలిస్టుల నీవేషణ స్థలాల్లో అర్హత లేనోళ్ళకు అధికారుల ప్రజా ప్రతినిధుల కనుసనల్లో 58మందికి ఇండ్ల స్థలాలు (80గజాలు) మాత్రమే ఇచ్చారు అని జిల్లా కేంద్రంలోని కొంతమంది జర్నలిస్టులు జిల్లా కోర్టు మెట్లు ఎక్కారు, ఆ తర్వాత హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే జిల్లా కోర్టు అధికారులను మందలించిన విషయం విదితమే, అయితే అర్వత ఉన్న వారిని ఉంచి అర్వత లేని వారిని తొలగించి కొత్త లిస్టును తయారు చేస్తామని ఒప్పుకున్నారు కాని రెండు సంవత్సరాలనుండి అధికారులు కోర్ట్ లో ఒప్పుకున్న మాటలు ఆచరణ పెట్టలేదు. పైగా 58మందికి చక్కగా డోర్ రిజిస్ట్రేషన్ లు ఇచ్చారు, కాలనీ కి కరెంట్ తదితర సౌకర్యాలు కల్పించారు. రెవెన్యూ అధికారి మాత్రం నాకు సంబంధం లేదు అంటూ. ఇంటి పట్టాలు ఇచ్చాను, కాని ఫిసికల్ గా ప్లాట్లు హ్యాండ్ ఓవర్ చేయలేదు అని తప్పుకున్నాడు, ద్వంద ప్రమాణాలు పాటిస్తూ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తూ జర్నలిస్టులను రెండు వర్గాలుగా చేసి మానుకోట జర్నలిస్టు వ్యవస్థలో నిప్పు రాజేశారు"

5 లో..



# మందకృష్ణకు పద్మశ్రీ..

- కేఎల్ కృష్ణ, వదిరాజ్ రాఘవేంద్రాచార్యకు కూడా
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రదానం



**న్యూఢిల్లీ, మే 27:** రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ, ఆర్థికశాస్త్రం, సంస్కృత పండితుడు వదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి.. పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకున్నారు. 2025కి గాను కేంద్ర ప్రభుత్వం 139 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో 7 పద్మ విభూషణ్, 11 పద్మభూషణ్, 113 పద్మశ్రీ ఉన్నాయి. తొలి విడతగా ఏప్రిల్ 28న నిర్వహించిన కార్యక్రమంలో డి.నాగేశ్వర్ రెడ్డి, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సహా 71 మంది పద్మ పురస్కారాలను అందుకున్నారు. మిగిలిన 68 మందికి మంగళవారం నిర్వహించిన రెండో విడత కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలను అందజేశారు. ముగ్గురికి పద్మవిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషణ్, 56 మందికి పద్మశ్రీ ప్రదానం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్ పద్మవిభూషణ్, ప్రముఖ సినీ నటి, భరతనాట్య కళాకారిణి శోభన, కన్నడ సినీ నటుడు అనంతనాగ్, విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం దుర్గావాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు సాధ్వి రితంబర పద్మభూషణ్ అందుకున్నారు.

# యతిరాజారావు పార్క్ నందు యోగా అవగాహన సదస్సు

## యోగ దినోత్సవ కార్యక్రమ ప్రణాళిక

**తొలి సమయం తొర్రూర్ మే 27**

తొర్రూరు యాతిరాజారావు పార్కు లో జరిగిన యోగ అవగాహన సదస్సులు అంతర్జాతీయ యోగా దినోత్సవం. వచ్చేనెల 21వ తేదీ అంటే జూన్ 21న మనం ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఇది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం. ఈ సందర్భంగా ఈరోజు అనగా 27 మే 2025 మంగళవారం రోజు యోగ దినోత్సవ కార్యక్రమ ప్రణాళిక ప్రారంభం చేయడం జరిగింది. ఈరోజు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తోర్రూర్ నందు స్థానిక యతిరాజారావు పార్క్ నందు యోగా అవగాహన సదస్సు నిర్వహించి సామాన్య యోగ ప్రణాళిక ద్వారా నిర్దేశించబడినటువంటి యోగాసనాలను అందరితో అభ్యాసం చేయించడం



జరిగింది. యోగ వల్ల ఉపయోగాలు, యోగా జీవన శైలి ద్వారా ఆరోగ్య పరిరక్షణ, కొన్ని రకాల జబ్బులకు అభ్యాసం చేయవలసిన యోగాసనాలు, వాటి ఉపయోగాలు, ఎలా చేయాలి అనేది వివరిస్తూ అందరికి తెలియజేయడం జరిగింది. ఈరోజు నుంచి మొదలు 21వ తేదీ జూన్ వరకు ప్రతిరోజు ఈ యోగా సంబంధిత కార్యక్రమాల ప్రణాళిక సిద్ధం చేయబడింది. అది ఈరోజు నుంచి ప్రారంభిస్తున్నాం. ఒక్కొక్క రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తూ 21వ తారీకు జూన్ వరకు కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇది జిల్లా వ్యాప్తంగా నడుస్తుంది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాలు చేస్తున్నాం. మేము నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమాలకు తగు ప్రచారం కల్పించి పత్రిక ముఖంగా మీడియా ముఖంగా తగు ప్రచారం కల్పించి సహకరించగలరని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ ధన్యవాదాల తోడాక్టర్ పి కిరణ్ కుమార్సీనియర్ వైద్యాధికారిప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూర్జిల్లా ఆయుష్ ఇంచార్జ్ మహబూబాబాద్.

# వన మహోత్సవం సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి

## ఫారెస్టు తదితర శాఖలతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ రివ్యూ



**తొలి సమయం వరంగల్ మే 27**

2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది... ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీని మంత్రి సురేఖకి వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహో త్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్య వంటి మహనీయుల కుటుంబీకులను సన్మానం చేయాలని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

# పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితో పని చేస్తున్నారు - వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యలి

**తొలి సమయం వరంగల్ మే 27**

ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్, వేలేరు, కాజీపేట మండలాలకు సంబందించిన 18మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 18లక్షల 02వేల 088రూపాయల విలువగల చెక్కులను మరియు ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబదించిన 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12లక్షల 75వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలోనే నిరుపేద వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన పేదలకు అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుప చుకుంటున్నట్లు తెలిపారు. మీ అందరి సహకారంతో రానున్న రోజులలో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.




ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడివోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాకుతో సూడి గేదె మృతి

## దాదాపు 80 వేల రూపాయలు నష్టపోయామని బాధితుడి ఆవేదన

## మమ్ములను ఆదుకోవాలని బాధితుడు అరవింద్ వేడుకోలు.



**తొర్రూరు తొలి సమయం మే 27**

తొర్రూరు మండలం కాంటాయపాలెం గ్రామానికి చెందిన కావటి అరవింద్ కు చెందిన సూడి గేదె అజయ్ గ్రామంలో రోజు వారిలాగే మేతకు వెల్లి సోమవారం అనగా 26 మే 2025 సాయంత్రం 6 గంటల 30 నిమిషాల సమయం వ్యవధిలో ఇంటికి వస్తున్న క్రమంలో మచ్చ సీతారాములు ఇంటి ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ యొక్క ఎర్త్ వైర్లు ఫెయిల్ కావడంతో సూడి గేదె దాని పక్క నుండి వస్తుండడంతో విద్యుత్ షాకు కు గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గేదె యజమాని అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం మా గేదె 15 లేదా 20 రోజుల్లో ఈనే గేదె అని... దాదాపు దాని విలువ 60 నుండి 70 వేల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. అరవింద్ కన్నీరు మున్నేరు అవుతూ మమ్ములను ఆదుకోవాలని విద్యుత్ అధికారులను వేడుకున్నారు.

# హైడ్రా వద్దు రేవంతన్న ముద్దు అంటున్నా రాజనాల

**తొలి సమయం వరంగల్ మే 27**



హైడ్రా వల్ల ఎందరో పేద ప్రజలు. ఇబ్బందులు పడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం. క్షీణించకపోతే దీనివల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కుంటి పడుతుంది అదే కాకుండా. వ్యతిరేక వ్యతిరేక మూట కట్టుకోవలసి పరిస్థితి వస్తుంది. దయచేసి సీఎం రేవంత్ రెడ్డికి విన్నపిస్తున్నాను హైడ్రా విషయంలో పునరాలసించుకోవాలని తక్షణమే హైడ్రాను తీసివేయాలని చేతులు జోడించి సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నాను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తేపడం జరిగింది.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కే.టీ.రామారావుకు ఏసీబీ నోటీసులు జారీ చేయడం ఖండించారు

**తొలి సమయం వరంగల్ మే 27**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావుకు ఏసీబీ నోటీసులు జారీ చేయడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెస్ పాలకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు దిక్కుతోచని స్థితిలో కేటీఆర్ కు నోటీసులు జారీ చేసినట్లుగా కనిపిస్తున్నదని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఫార్ములా ఈ కారు రేస్ విషయంలో కేటీఆర్ పై తప్పుడు కేసులు బనాయించి గతంలో విచారించడమే కాక తిరిగి నోటీసులు జారీ చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాజకీయ దురుద్దేశంతోనే కేటీఆర్ కు పాలకులు ఈ నోటీసులు జారీ చేశారన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ మే 27**

హనుమకొండ: ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు.గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# శిక్షణలో సర్వే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ మే 27**

హనుమకొండ: లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరిం చేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ మే 27**

విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర వితన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. గీసుగొండలో మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు, బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని



హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

# భూ సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 27**

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ దేశాయిపేట లోని సి కె ఎం కళాశాలలో లైసెన్స్ సర్వేయర్లకు సర్వే సెటిల్మెంట్, భూ రికార్డుల శాఖ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి రోజు భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో 6 వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నోటిఫికేషన్ జారీ చేసి, వారిని ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లాలో 315 మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు సోమవారం నుంచి 50 రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారికి అనుభజ్ఞులైన రిటైర్డ్ సర్వేయర్లు థియరీతో పాటు ప్రాక్టికల్గా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారినే సర్వేయర్లుగా నియమిస్తామన్నారు. ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించిన సర్వే ఎఫ్ లైన్ వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు చెందిన గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్లు చేసిన భూ సర్వేను ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలన చేసి, మ్యాప్ రూపొందిస్తారని కలెక్టర్ అన్నారు. భూ భారతి చట్టం అమలు కోసం ఎంపిక చేసిన లైసెన్స్డ్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభ్యర్థులకుశిక్షణ మెటీరియల్ కిట్ను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి దేవరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పర్యవేక్షకులు అబూతల్హా, డిప్యూటీ సర్వేయర్ ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు



**ఆత్మకూరు, మే 27**

ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించినట్టు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ మేరకు మండలంలోని 18 మంది యువకులు ఉద్యోగ శిక్షణకు దరఖాస్తులు అందించారు. వీరికి వరంగల్ నుంచి పోచం మైదాన్ నందు గల దీన్ దయాల్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వమన్నారు ఈ శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన వసతి, యూనిఫామ్ బుక్స్ 3000 స్కాలర్షిప్ అందించినట్లు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు.

# పెద్దమ్మతల్లి గుడికి మాజీ ఎంపీటీసీ 50 వేల విరాళం

**శాయంపేట మే 27** (: మండలంలోని సాధనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ వంగాల రమాదేవి నారాయణరెడ్డి దంపతులు 50 వేల రూపాయలను మంగళవారం వారి నివాసంలో ముదిరాజ్ కులాస్తులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుట పెద్దమ్మతల్లి ఆశీస్సులతొ సాదనపల్లి గ్రామ మండల ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషలతో పాడీ,పంటలతో ఆయురారోగ్యలతో వుండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ గౌస్ గ్రామ పెద్దలు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి, సాదు శ్రీను, మిట్టపల్లి సదానందం, మిట్టపల్లి శ్రీను, మాజీ. సర్పంచ్ కత్తుల సాంబయ్య బేర్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతంగా నిర్వహిద్దాం




**తొలి సమయం వరంగల్ మే 27**

హనుమకొండ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోనే కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. వేడుకల ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ను పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



**తొలి సమయం వరంగల్ మే 27**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ ను పరామర్శించారు. ఆమె సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో మోకాలు శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలియడంతో ఎంపీ రవిచంద్ర మంగళవారం వెళ్లి పరామర్శించారు. ఎంపీ వద్దిరాజు మాజీ ఎంపీ సత్యవతి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు అభినందనలు

**హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా,నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే**

**హజ్ యాత్ర చాలా పవిత్రమైనది**



**తొలి సమయం వరంగల్ మే 27**

హైదరాబాద్ లోని హజ్ హౌస్ లో హజ్ కమిటి చైర్మెన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ యాత్రీకుల వీడ్కోలు కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిగారు ముఖ్య అధితిదిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నదని, హజ్ యాత్ర చాలా పవిత్రమైనదని హజ్ యాత్రికులకు ప్రత్యేకమైన రాయితీ ప్రభుత్వం తరుపున అందిస్తున్నదని ,ఇట్టి అవకాశాన్ని మైనార్టీ ప్రజలు అందరు వినియోగించుకోవాలని కోరారు అంతకు ముందు హజ్ యాత్రకు వెళ్లేవారిని అందరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబూబకర్,అడ్వకేట్ ముదస్సార్, బియబాని, వరంగల్ జిల్లా మైనారిటీ కమిటీ ప్రెసిడెంట్ అజిజ్ మీర్జా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు విజయవంతం అవడంపై మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు.

**తొలి సమయం వరంగల్ మే 27**



సరస్వతీ పుష్కరాలు విజయవంతం కావటం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తొలి పుష్కరాలు అద్భుతంగా జరిగాయి. 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, కాళేశ్వర ముక్తీశ్వరుడి దర్శనం చేసుకున్నారు. ఇందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, స్థానిక ప్రజలకు, భక్తులకు ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో వచ్చే గోదావరి పుష్కరాలను మరింతగా గొప్పగా జరుపుకుందామని తెలియజేస్తున్న. ఈ పుష్కరాలు విజయవంతం కావటంలో కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు స్థానిక అధికారులు, ఎండోమెంట్ డిపార్టుమెంటు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**హసన్ పర్తి, మే-27**
ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు ,ఎరువులు,పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్,ఎడిఎ రాజ్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి అనురాధ, టెక్నికల్ ఎఒ కమలాకర్, ఏఇవో లు భాస్కర్,కల్పన, సుమన్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శిక్షణలో భూ సర్వే పై పట్టు సాధించాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హసన్ పర్తి, మే-27**
లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు,సీనియర్ లైసెన్స్ డ్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పెసరు బొందయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి - పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**





**తొలి సమయం వరంగల్ మే 27**
జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి. వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలుఅకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలిఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎంప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ఆరోపణలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలెట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.
రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, డిఎం సివిల్ మహేందర్, డిసిఎస్ఓ కొమురయ్య , హనుమకొండ, పరకాల ఆర్డిఓలు రాథోడ్ రమేష్ కె. నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కిలాడి సాక్షి స్టాఫ్ రిపోర్టర్”

**అధికారులు, ప్రజా ప్రతినిధులతో నగ్నంగా క్విడ్ ప్రోకో కు పాల్పడి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన జెర్రిలిస్టు**

**పని చేసిన ప్రతి జిల్లా లో ప్లాట్, సుమారు 4ప్లాట్స్ దానికి తోడుగా అసైన్డ్, ల్యాండ్స్ చెరువు షికాల్లో డోర్ రిజిస్ట్రేషన్ లు**

**287 అసైన్డ్ ల్యాండ్ ను మున్సిపాలిటీ లో 1-6-258/35/2/2 అక్రమ రిజిస్ట్రేషన్,దీంతో 5వ అక్రమ ప్లాటుగా నిర్ధారణ,ఇంకా వెలుగు లోకి రానున్న అక్రమాలు**

**“గత కొద్దికాలంగా జర్నలిస్టుల నీవేషణ స్థలాల్లో అర్హత లేనోళ్ళకు అధికారుల ప్రజా ప్రతినిధుల కనుసనల్లో 58మందికి ఇండ్ల స్థలాలు (80గజాలు) మాత్రమే ఇచ్చారు అని జిల్లా కేంద్రంలోని కొంతమంది జర్నలిస్టులు జిల్లా కోర్టు మెట్లు ఎక్కారు, ఆ తర్వాత హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే జిల్లా కోర్టు అధికారులను మందలించిన విషయం విదితమే, అయితే అర్వత ఉన్న వారిని ఉంచి అర్వత లేని వారిని తొలగించి కొత్త లిస్టును తయారు చేస్తామని ఒప్పుకున్నారు కాని రెండు సంవత్సరాలనుండి అధికారులు కోర్ట్ లో ఒప్పుకున్న మాటలు ఆచరణ పెట్టలేదు. పైగా 58మందికి చక్కగా డోర్ రిజిస్ట్రేషన్ లు ఇచ్చారు, కాలనీ కి కరెంట్ తదితర సౌకర్యాలు కల్పించారు. రెవెన్యూ అధికారి మాత్రం నాకు సంబంధం లేదు అంటూ. ఇంటి పట్టాలు ఇచ్చాను, కాని ఫిసికల్ గా ప్లాట్లు హ్యాండ్ ఓవర్ చేయలేదు అని తప్పుకున్నాడు, ద్వంద ప్రమాణాలు పాటిస్తూ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తూ జర్నలిస్టులను రెండు వర్గాలుగా చేసి మానుకోట జర్నలిస్టు వ్యవస్థలో నిప్పు రాజేశారు”**



**తొలి సమయం మహబూబాబాద్ మే 27:**
నా ప్లాట్ ను సాక్షి పత్రిక స్టాఫ్ విలేకరి అక్రమంగా కొట్టేసాడు నాకు న్యాయం చెయ్యాలి... బాధితుడు జిల్లా కోర్టు తీర్పు ను పట్టుకొని హై కోర్ట్ మెట్లు ఎక్కిన మాట కూడా అందరికి తెలిసిందే.. అయితే సాక్షి విలేకరి గతం లో సిద్దిపేట, ఖమ్మం, నర్సింహాలపేట లో మొత్తం 4ప్లాట్ తీసుకున్నాడు, గెజిట్ లిస్టునే కొట్టేసి తన పేరు పెట్టు కున్నాడు అని తేలింది, పై అధికారుల ఆదేశాలతో అలా చేసానని బుకాయించుడు మొదలు పెట్టాడు సంబంధిత అధికారులు మాకు ఏ సంబంధం లేదు అంటూ తేటతెల్లం చేసారు,ఇక మిగిలింది ఆయన పై కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఇంకెవ్వరు అలాంటి నేరాలు చెయ్యకుండా కఠిన చర్యలు తీసుకోవడమే ఇక మిగిలింది. అక్రమ ప్లాట్ ను బాధితుడికి స్వచ్ఛందంగా వొదులుకోవడానికి బదులు సంఘాలు అంటూ ఇంకా ఏదేదో అడ్డదార్లు తొక్కు తున్నాడు. హై కోర్ట్ ఆర్డర్ కాపీ ప్రకారం బాధితునికి న్యాయం జరుగాలి, కాని సాక్షి రిపోర్టర్ పై చర్యలు తీసుకోలేదు బాధితుడికి న్యాయం జరుగలేదు, అంటే మానుకోట లో న్యాయం ఎన్ని పాదాల పై ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది అయితే కోర్ట్ కంటెంప్ట్ మాత్రమే దిక్కు గా బాధితుడు భావిస్తున్నాడు. ఈ విషయం సర్వత్రా జిల్లా కేంద్రం లో హాట్ టాపిక్ అయ్యింది సాక్షి స్టాఫ్ రిపోర్ట్ ర్ పుణ్యమా అని హై కోర్ట్ మెట్లు ఎక్కిన బాధితుడు, లీగల్ గా ఫైట్ చేస్తున్న క్రమంలో సాక్షి రిపోర్టర్ పై తవ్వినకొద్దీ అక్రమాలు బయట పడుతున్నాయి.. పని చేసిన ప్రతి జిల్లా లో ప్రాధాన పత్రిక ఇంఫ్లుయెన్సీ ని అడ్డం పెట్టుకొని 4ప్లాట్స్ కొట్టేసాడు అనేది అందరికి విదితమే, ఇటీవల మరొక అక్రమానికి పాల్పడిన సంఘటన వెలుగు చూసింది.. జిల్లా కేంద్రం లోని అసైన్డ్ ల్యాండ్ 287 సర్వే నంబర్ లో మున్సిపాలిటీ లో 1-6-158/35/2/2 డోర్ రిజిస్ట్రేషన్ చేపించుకున్న అక్రమం వెలుగు చూసింది. అయితే జర్నలిస్టులకు అధికారులకు ఉండే క్విడ్ ప్రోకో సంబంధమే ఈ లుచ్చా అవినీతి అక్రమాలకు కారణంగా తెలుసుకోవాల్సి ఉంటుంది.. అసలు బిపిఎల్ కింద ఇతను ఎట్లా అర్హుడు అనే వాస్తవం పై ఇన్వెస్టిగేషన్ చేసి చర్యలు తీసుకోవాలని బాధిత జర్నలిస్ట్ కోరుకుంటున్నారు, మానుకోట జిల్లా కేంద్రంలో సుమారు 30 ఏళ్లుగా చేసే జర్నలిస్టుల కన్నా అతి తక్కువ సమయం లో అందరికన్నా ఎక్కువ అక్రమ సంపాదనకు తెగ బడ్డాడు అనే ఆరోపణలు సర్వత్ర వినపడుతున్నాయి, అధికారుల్లారా! అధికార అనధికార ప్రజా ప్రతినిధుల్లారా... ఇలాంటి దగుల్బాజీ గాళ్లకు సహకరించి మానుకోట జర్నలిస్టు వ్యవస్థను నాశనం చెయ్యొద్దు, వెంటనే ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని మానుకోట చైతన్యం ఆత్మగౌరవాన్ని కాపాడాలని అన్యాయం జరిగిన బాధిత జర్నలిస్ట్ కోరుకుంటున్నాడు

# టీడీపీ మరో తరం దిశగా మహా ప్రయాణం




తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాలుగా అద్భుతమైన రాజకీయ ప్రయాణాన్ని చూస్తోంది. ఎన్నికల ఫలితాల్లో ఒకసారి గెలిచి ఉండవచ్చు.. మరోసారి ఓడిపోయి ఉండవచ్చు .. ఇప్పుడు అధికారంలో ఉండవచ్చు.. కానీ 1983 లో ఆ పార్టీ ఆవిర్భావం నుంచి విశ్లేషిస్తే భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన పేజీని సృష్టించుకున్న పార్టీ టీడీపీ. ప్రారంభం నుంచి దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్న ప్రాంతీయ పార్టీ. ఇప్పుడు మరో తరం దిశగా ఘనమైన ప్రయాణం చేయ బోతోంది.

**టీడీపీకి భవిష్యత్ నాయకత్వాన్ని అందించనున్న కడప**

**మహానాడు**
తెలుగుదేశం పార్టీలో ఇప్పుడు మహానాడు జోష్ కనిపిస్తోంది. కడపలో మూడు రోజుల పాటు మహానాడును నిర్వహిస్తున్నారు. అధికారంలో ఉన్నారా లేదా అన్నదానితో సంబంధం లేకుండా మహానాడును టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ప్రతీ సారి రెండు రోజులు నిర్వహిస్తారు. ఈ సారి కడపలో మూడు రోజుల పాటు ప్లాన్ చేశారు. చివరి రోజు బహిరంగసభ నిర్వహిస్తారు. ఈ మహానాడు అత్యంత కీలకంగా భావిస్తున్నారు. టీడీపీకి భవిష్యత్ నాయకత్వాన్ని ఈ మహానాడు అందిస్తుందని అంచనా వేస్తున్నారు.

**ప్రజలు ఓన్ చేసుకున్న ప్రాంతీయ పార్టీ టీడీపీ**
ఓ ప్రాంతీయ పార్టీ ఎప్పుడైనా కుటుంబ పార్టీగానే ఉంటుంది. ఆ కుటుంబం పరపతి తగ్గిపోతే ఆ పార్టీ ప్రభావం తగ్గిపోతుంది. భారత రాజకీయ చరిత్రలో ఇలాంటి ప్రాంతీయ పార్టీలు చాలా ఉన్నాయి. కానీ కుటుంబం పిల్లర్ గా ఉన్నప్పటికీ.. ప్రజల్లోకి వెళ్లిపోయి ఇది మా పార్టీ అనే భావన కలిగించిన పార్టీ టీడీపీ. ఎన్టీఆర్ పార్టీ పెట్టినా..చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారు. ఇప్పుడు మరో తరం ఆ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతోంది. నారా లోకేష్ .. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకోవాలన్న ఒత్తిడి పెరుగుతోంది. దానికి ఆయన సమర్థుడు కూడా. భవిష్యత్ పార్టీ వ్యూహాల్లో ఆ నిర్ణయం అత్యంత కీలకం కూడా.

**యువ నేతల రాజకీయానికి మహా మార్గం**
ఇప్పటికే టీడీపీలో మరో తరం కీలకంగా మారింది. పాత తరం వెనుకడుగు వేసింది. కొత్త తరం దూకుడుగా ముందుకు వచ్చింది. గత ఎన్నికల్లో యువతరం ఎక్కువగా ఎన్నికల్లో పోటీ చేశారు. రాబోయే తరానికి వారసులు, ప్రజల నుంచి వచ్చిన వారు తమదైన ముద్రవేసేందుకు రెడీ అయ్యారు. వీరంతా టీడీపీకి భవిష్యత్ లాంటి వారు. ఇప్పుడు వారికి బాధ్యతలు ఇస్తే.. వచ్చే కొద్ది నెలల్లో పార్టీకి అంతా తామై అల్లుకుపోతారు. దానికి ఈ మహానాడు వేదిక కానుంది. కడప వేదికగా టీడీపీ మరో తరం దిశగా మహా ప్రయాణానికి రెడీ అవుతోంది.

## వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ




**తూ. గో.**
అనపర్తి రైజింగ్ హాండ్స్ ఫర్ హొూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం అనపర్తికి చెందిన సంతోష్ కుమార్ సతీమణి అరుణ జ్యోతి జన్మదినోత్సవం సందర్భంగా రైజింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏమిటీ అఖండ గోదావరి ప్రాజెక్టు



AP: అఖండ గోదావరి పేరుతో రాజమహేంద్రవరం పరిసరాల్లో భారీ పర్యాటక ప్రాజెక్టుకు జూన్ తొలివారంలో రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన చేయనుంది. దీనిలో భాగంగా హేవలాక్ వంతెన, కొవ్వూరు గోష్పాద క్షేత్రం, కడియం నర్సరీలలో టూరిజం ప్రాజెక్టులు, నిడదవోలు, కడియపులంకలో బోటింగ్, పోలవరం ప్రాజెక్టు వద్ద 2 స్టార్ హొటళ్లు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక DPRతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు.

## నేను రాలేను ఏసీబీ నోటీసులకు కేటీఆర్ రిప్లై !



ఫార్ములా ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 28న ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంది.ఏసీబీ నోటీసులు అందినట్లు పేర్కొన్న కేటీఆర్.. తాను ఈ నెల 28న విచారణకు హాజరు కాలేనంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ముందస్తు ప్లాన్ లో భాగంగా యూకే, అమెరికాలో పర్యటించాల్సి ఉండటంతో ఆ తర్వాత హాజరు అవుతానని ఏసీబీకి సమాధానం ఇచ్చారు.కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపు అయినప్పటికీ చట్టాన్ని గౌరవించే పౌరుడిగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు.అయితే, విదేశీ పర్యటన ముగించుకొని వచ్చాక విచారణకు హాజరు అవుతానని కేటీఆర్ రిప్లైకి ఏసీబీ ఎలా స్పందిస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది.

## రాజీవ్ యువవికాసం.. రేపటితో ఎంపిక పూర్తి




TG: రాజీవ్ యువవికాసం స్కీమ్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రేపటితో ముగియ నుంది. మొత్తం 16.22 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా కమిటీలు పరిశీలన చేపట్టి అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నాయి. రేపు జిల్లాల ఇన్చార్జి మంత్రుల ఆమోదంతో కలెక్టర్లు ఫైనల్ లిస్టు ఖరారు చేయనున్నారు. జూన్ 2 నుంచి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇరాన్ సుప్రీం లీడర్తోతో పాక్ ప్రధాని భేటీ



భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’తో బెంబేలెత్తిన పాక్ %ూవీ% షెహబాజ్ షరీఫ్ మద్దతు కోసం ముస్లిం దేశాల చుట్టూ తిరుగుతున్నారు. మొన్న తుర్కియే అధ్యక్షుడితో సమావేశమవగా నిన్న ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీతో భేటీ అయ్యారు. దక్షిణాసియాలో శాంతి కోసం ఇరాన్ చేస్తున్న మధ్యవర్తిత్వాన్ని కొనియాడారు. ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాంతీయ స్థిరత్వం, ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై చర్చించారు.